# డాక్టరు పట్టా స్వీకరించే క్షణాన...!



వరంగల్ జిల్లా ఆలేరుకు చెందిన ఎ. మధుసూదన్ వైద్యవిద్య ముగించుకొని, స్క్రీనింగ్ టెస్టుకు సిద్ధమవుతున్నారు. విద్యాభ్యాసం ఎలా జరిగిందో అతని అనుభవాలు తెలుసుకుందామా?

చైనాలోని డలియాన్ యూనివర్సిటీలో 2004లో నాతోపాటు చేరింది 14 మంది తెలుగు విద్యార్థులే. నాలుగేళ్ళు గడిచేనాటికి ఇక్కడ చదువుతున్న మన రాష్ట్ర విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 300 పైమాటే. ఇక్కడ నాకు బాగా నచ్చిన అంశం- ప్రాక్టికల్స్ పట్ల కనబర్చే శ్రద్ధ. ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా విశదీకరిస్తారు. ఐదుగురు గ్రూపుగా నేర్పే సర్జరీ ల్యాబ్‌లో ప్రతి విద్యార్థికీ ఆపరేషన్ చేసే అవకాశం ఇస్తారు. ప్రాక్టికల్స్ శిక్షణలో ఉన్నపుడు మాకు ఏనాడూ సమయం గుర్తొచ్చేది కాదు.

ప్రతి సెమిస్టర్ ప్రారంభంలో... చెప్పబోయే సబ్జెక్టుల టైం టేబుల్‌ని ముందుగానే ఇస్తారు. తరగతి గదిలో సరౌండింగ్ ఆడియో సిస్టమ్ ద్వారా చివరి బెంచీలో కూర్చున్నా లెక్చర్ స్పష్టంగా వినగలుగుతాం. ప్రొజెక్టర్, స్లైడ్స్, కంప్యూటర్ స్క్రీన్‌లతో మా ఊహకు మించి సబ్జెక్టు వివరణ జరిగేది. క్లాసు వెలుపలైనా, డిపార్ట్‌మెంటుకు వెళ్ళినా అధ్యాపకులు విసుక్కోకుండా సందేహాలు తీర్చేవారు.

ప్రతి బ్యాచ్‌కూ ట్యూటర్ అనే ఇన్చార్జిని ఏర్పాటు చేస్తారు. వీరు విద్యార్థి చదువు తీరు, హాజరు, వ్యవహారశైలి, క్రమశిక్షణలను గమనిస్తూ అభివృద్ధికి తోడ్పడతారు. ముఖ్యంగా విదేశీ విద్యార్థుల విద్యాసంబంధ వ్యవహారాలు చూసుకునే డిపార్ట్‌మెంట్ హెడ్ 'లీ' మాకెంతో అనుకూలంగా విద్యాంశాలను సమకూర్చి కోర్సు కాలంలో ఇబ్బందేమీ కలగకుండా తోడ్పడ్డారు.

మేం నాలుగో సంవత్సరంలో ఉండగా యూనివర్సిటీ కొత్త క్యాంపస్‌కు మారింది. ముఖ్యంగా విదేశీ విద్యార్థుల హాస్టళ్ళు చాలా ప్రత్యేకంగా అంతర్జాతీయ స్థాయి అధునాతన వసతులతో ఏర్పాటయ్యాయి.

భోజనం విషయంలో మొదట్లో కొంత ఇబ్బంది పడినమాట వాస్తవమే. క్రమేణా ఇక్కడి రుచులకు అలవాటు పడటంతో సమస్య తీరింది. ప్రస్తుతం కొత్త క్యాంపస్‌లోని క్యాంటీన్లలో లభించే భోజనం దాదాపు భారతీయ భోజనం మాదిరిగానే ఉంటుంది.

2008లో చైనాలో ఒలింపిక్స్ నిర్వహించినపుడు ఒలింపిక్ జ్యోతిని డలియాన్ మీదుగా తీసుకువెళ్ళారు. అపుడు మా సమక్షంలో మా సహ విద్యార్థి ఆ జ్యోతిని చేబూని కొంతదూరం చేర్చటం మధుర ఘట్టం. 2007లో మా యూనివర్సిటీని భారత ప్రభుత్వం తరపున ఎంసీఐ అధికారులు, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ సభ్యులు, హెల్త్ మినిస్ట్రీ, ఇండియన్ ఎంబసీ వారు సందర్శించారు. కొందరు మా హాస్టళ్ళకు వచ్చి మా టీచింగ్ వ్యవహారాలూ, పరీక్ష విధానాల గురించి తెలుసుకొని, మా విశ్వవిద్యాలయాన్ని ప్రశంసించటం మాకెంతో తృప్తినిచ్చింది.


MBBS & PG
CHINA, UKRAINE, NEPAL
డలియాన్ మెడికల్ యూనివర్శిటీ, చైనా
Screening Test Code No.116
(Estd.1947)



మొదటి బ్యాచ్ డాక్టర్లు (2009)

★ ఇండియాలో ఇంటర్న్‌షిప్‌కు MCI పర్మిషన్
ఫీజ్ : రూ. 2 లక్షలు (సం॥) కోర్స్ : 4 1/2 సం॥
MCI స్క్రీనింగ్ టెస్ట్ ఉత్తీర్ణతకు మా హామీ!
MEDICO ABROAD
9959114545, 9441673620


... చూస్తుండగానే నాలుగేళ్ళు గడిచిపోయాయి. రెండు సార్లు మాత్రం ఇంటికి వెళ్ళి వచ్చాను. సెమిస్టర్లు పూర్తిచేసుకుంటున్న కొద్దీ యూనివర్సిటీ వాతావరణం, మెడికల్ సబ్జెక్టులతో అనుబంధం పెరగటంతో ఇంటి నుంచి దూరంగా ఉన్నాననే ఆలోచనే కలిగేది కాదు. ఇంటర్న్‌షిప్‌ను పూర్తిచేసుకోగానే ఫైనల్ డిగ్రీ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులకు స్నాతకోత్సవంలో ఎంబీబీఎస్ డిగ్రీని అందజేశారు. కన్నులపండువగా సాగిన ఆ వేడుకలో కొన్ని వందలమంది చైనా విద్యార్థులు పట్టా పుచ్చుకోగా, మొదటి బ్యాచ్ డాక్టర్లమైన మా విదేశీ విద్యార్థులందరికీ ప్రత్యేక రీతిలో డిగ్రీ ప్రదానోత్సవం చేశారు. డాక్టర్ పట్టా పుచ్చుకుంటున్న సంతోషం ఒక పక్కా, ఇన్నేళ్ళ అనుబంధం ఏర్పడిన యూనివర్సిటీని ఇక వదిలి వెళ్ళాల్సిన సమయమైందనే బాధా నన్ను చుట్టిముట్టాయి. మనదేశానికి వచ్చి ప్రస్తుతం స్క్రీనింగ్ టెస్ట్‌కు సిద్ధమవటం మొదలుపెట్టాను.

మెడిసిన్ చదవటం పూలపాన్పులాంటిదని నేను అనటం లేదు. చదువు కోసం దూరప్రాంతాలకు వెళ్ళే ఏ విద్యార్థి అయినా అక్కడి భోజన, వాతావరణ పరిస్థితులకు అలవాటు పడాల్సిందే. తీవ్రమైన కృషి, లక్ష్యంపై మనసు కేంద్రీకరించటమే కాకుండా లైబ్రరీ సదుపాయాలను తగిన విధంగా ఉపయోగించుకుంటూ సెల్ఫ్‌స్టడీ చేయాలి. మధ్యతరగతి కుటుంబానికి చెందిన నా అనుభవం మరికొంతమంది విద్యార్థులకు ప్రేరణనివ్వాలని నా ఆకాంక్ష!


ఈ-మెయిల్:
drmadhu.are@gmail.com